గజగజ.. మిగ్‌జాం ఎఫెక్ట్

- వణికిస్తున్న చలిగాలులు
- తుపాన్ ప్రభావంతో చల్లబడ్డ వాతావరణం
- తీవ్ర ఇబ్బందులు పడ్డ జనం
- రైతులను ఆగం చేసిన చిరుజల్లులు
- కల్లాల్లోనే ధాన్యం రాసులు
- వరినారుకు ఇబ్బందికర 'వాతావరణం'

వరి నారు

కమ్మర్‌పల్లి/కోటగిరి, డిసెంబర్ 5 : తమిళనాడు, ఆంధ్రాను మిగ్‌జాం తుపాను అల్లాడిస్తుండగా దాని ప్రభావంతో ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం తెలంగాణ రైతులకు సైతం తిప్పలు కలిగిస్తున్నది. మిగ్‌జాం తుపాను అలజడి మొదలైనప్పటి నుంచి వాతావరణం క్రమంగా చల్లబడుతూ వస్తున్నది. అసలే చలి కాలం..దానికి తోడు గాలిలో తేమ మరింత పెరుగుతున్నది. ఆకాశం మబ్బులు పట్టి ఉంటున్నది. అడపాదడపా చిరు జల్లులు కురుస్తున్నాయి. ఫలితంగా యాసంగి వరి నారు రంగు మారుతున్నదని ముందుగా నారు పోసుకున్న రైతుల్లో ఆందోళన నెలకొన్నది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సేకరణ వేగంగానే జరుగుతున్నా..మిగిలిన వడ్లు తుపాన్ ప్రభావంతో కల్లాలు, రోడ్ల పక్కన, కాలువల కట్టల పైన కవర్లలోనే నాలుగైదు రోజులుగా ఉంటున్నాయి.

రంగు మారుతున్న వరినారు

వానకాలం ధాన్యం సేకరణ ముగింపు దశకు వచ్చింది. ప్రస్తుతం యాసంగి సీజన్ సైతం ప్రారంభమవుతున్నది. నీటి సౌకర్యాన్ని బట్టి ఎప్పటిలాగే కొంత మంది రైతులు కాస్త ముందుగానే యాసంగి నారు పోసుకున్నారు. 20 రోజుల క్రితమే పోసిన నారు మరో పదిహేను, ఇరవై రోజుల్లో నాట్లు వేసుకునే దశకు చేరుకుంటుంది. ఈ దశలో మిగ్‌జాం తుపాను ప్రభావంతో చలి పెరిగింది. వాతావరణం మబ్బు పట్టి ఉంటుండడంతో అవసరమైనంత ఎండ మడిలో నారుకు తగలని పరిస్థితి ఏర్పడింది. ఇలా చలి ప్రభావంతో కాస్త ముందుగా పోసుకున్న నారు ఎరుపు రంగుకు మారే అవకాశం ఉందనే ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతున్నది. రంగు మారితే నత్రజని వాడాల్సిన పరిస్థితి వస్తుంది. కాస్త రంగు ఎక్కువ మారితే అదీ పని చేయదంటున్నారు. మరో వైపు ఈ సమయానికి నారు పోసుకునే రైతులు ప్రస్తుత చల్లని వాతావరణం తగ్గితే నారు పోయడానికి మొలకలు నానబెట్టుకోవడానికి ఎదురు చూస్తున్నారు. ఈ వాతావరణంలో పోస్తే మొలకెత్తిన నారు చల్లదనానికి, చిరు జల్లులకు మురిగి పోతుందని చెబుతున్నారు. మిగ్‌జాం ప్రభావం ఎప్పుడు తగ్గుతుందా అని ఎదురు చూస్తున్నారు.

ధాన్యం రాశులను కాపాడుకోవడానికి తిప్పలు

మరో వైపు వాన కాలం ధాన్యం సేకరణ కొనసాగుతున్నది. రైతులు వడ్లను ఆరబెట్టి కొనుగోలు కేంద్రంలో కాంటా వేసుకునే వరకు తగు తేమ శాతం ఉండేలా కల్లాల వద్ద వడ్ల కుప్పలను చలి నుంచి కాపాడుకుంటున్నారు. ఈ తరుణంలో తుపాన్ కారణంగా చిరు జల్లులు కురుస్తుండడంతో రైతులు తిప్పలు పడుతున్నారు. ధాన్యం రాశులపై కవర్లు కప్పి కాపాడుకుంటున్నారు. తుపాన్ ప్రభావం ఎప్పుడు పోతుందా అని ఎదురు చూస్తున్నారు.

రైతుల గుండెల్లో గుబులు

ఉమ్మడి కోటగిరి మండలంలోని ఆయా గ్రామాల సమీపంలో వందలాది ఎకరాల్లో వరి పంట కోత దశలో ఉంది. తుపాను కారణంగా వర్షం కురిస్తే నష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల వ్యాప్తంగా ఇటీవల భారీ వర్షం కురవడంతో కొంత పంట తడిసింది. మళ్లీ కొత్తగా తుపాను రావడంతో మళ్లీ అక్కడక్కడ వర్షాలు కురుస్తుండడంతో రైతులు భయందోళన చెందుతున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల వడ్ల రంగు మారడంతో పాటు మొలకలు వచ్చే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. తుపాను ప్రభావంతో వడ్లు తడిస్తే గిట్టుబాటు ధర కోల్పోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు.

కోటగిరిలో కోత దశలో ఉన్న వరి పంట

మెస్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 5: పోలీస్ శిక్షణ కోసం వచ్చే వారికి మెస్ నిర్వహణ కోసం అనుభవం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని సీపీ కల్మేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఎడపల్లి మండలంలోని కమిషనరేట్ ట్రైనింగ్ సెంటర్‌లో 9 నెలలపాటు 253 మంది అభ్యర్థులకు భోజనం అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. రూ.500 డీడీ చెల్లించి టెండర్ సీపీ కార్యాలయంలో దరఖాస్తు ఫారాన్ని పొందాలని సూచించారు. సందేహాలు ఉన్నవారు ఈ నెల 12న ఉదయం 11 గంటలకు నిర్వహించే సమావేశానికి హాజరుకావాలని సూచించారు. 11వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రీ-బిడ్ సమావేశం, షెడ్యూల్ సేల్, ఓపెనింగ్ డేట్, టైమ్, 21వ తేదీన ఉదయం 11 గంటలకు షెడ్యూల్/సెల్, క్లోజింగ్ డేట్/టైమ్, 22వ తేదీన సాయంత్రం 4 గంటలకు బిడ్ సబ్‌మిషన్, క్లోజింగ్ డేట్, టైమ్, 23వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ప్రీ-క్వాలిఫికేషన్ ఓపెనింగ్ డేట్/టైమ్, 27వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు టెక్నికల్ బిడ్, ఓపెనింగ్ డేట్/టైమ్, 30వ తేదీన సాయంత్రం 4 గంటలకు ప్రైస్ బిడ్, ఓపెనింగ్ డేట్/టైమ్ ఉంటుందని సీపీ వెల్లడించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ట్రైనింగ్ సెంటర్ ఏసీపీ టీ.ఎస్.శ్రావణ్ కుమార్, 87126-59816 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఎస్సారెస్పీకి తగ్గిన ఇన్‌ఫ్లో

మెండోరా, డిసెంబర్ 5 : శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో స్వల్పంగా ఇన్‌ఫ్లో తగ్గిందని ఏఈఈ రవి తెలిపారు. కాకతీయ కాలువకు 100, సరస్వతీ కాలువకు 50 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నదని పేర్కొన్నారు. మిషన్ భగీరథ తాగునీటి అవసరాలకు 152 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091.00అడుగులు (90.313 టీఎంసీలు) కాగా మంగళవారం సాయంత్రానికి 1088.80 అడుగుల (78.981 టీఎంసీలు) వద్ద ఉన్నదని తెలిపారు.

పట్టణంలోని ఓ హోటల్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి మంగళవారం ఛాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, పాన్‌శేను,యామాద్రి భాస్కర్,జెస్సు అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. -ఆర్మూర్ టౌన్, డిసెంబర్ 5

భైంసా ఎంఐఎం నాయకుడు క్షమాపణ చెప్పాలి

గాంధీచౌక్ వద్ద ఆందోళన చేస్తున్న ముస్లింలు

నిజామాబాద్ క్రైం, డిసెంబర్ 5: ఉల్మా పెద్దలను కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన భైంసా ఎంఐఎం నాయకుడు, మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త జాబీర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ముస్లింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలోని ముస్లింలు నిరసన ర్యాలీ నిర్వహించి గాంధీచౌక్ వద్ద ధర్నా చేశారు. అందరికీ సన్మార్గం చూపించే ఉల్మా పెద్దల గురించి జాబీర్ దురుసుగా మాట్లాడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేశారు.

విదేశాల్లో ఉద్యోగాలకు రేపు ప్రత్యేక డ్రైవ్

నిజామాబాద్ స్పోర్ట్స్, డిసెంబర్ 5 : విదేశాల్లో ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి తెలంగాణ ఓవర్‌సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్) ఆధ్వర్యంలో ఈ నెల 7న ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ ఐటీఐ క్యాంపస్‌లో మేళా ఉంటుందని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా, హంగరిరోమానియా, కెనడా, యూకే, జర్మనీ, ఇతర యూరోపియన్ దేశాల వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో అర్హత కలిగిన నర్సులు, ఆరోగ్య సంరక్షకులకు మంచి డిమాండ్ ఉంది. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు tomcom.telangana.gov.in,8247838789 , 98496 39539, 7893566493 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★Requirement: Experienced site engineer for construction site Experienced site supervisor for construction site Contact: 9052865599
NTZ-318491

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314356

CHANGE OF NAME

★I'm BHOOMANNAGARI BAL KISHAN RAO, R/o. 1-38/4, Gottumukkula, Nizamabad, Dt., TS. Changed My Name as GANNAMANENI KISHAN RAO, S/o. Gannamaneni Rajeshwer Rao.
NT-313042

CHANGE OF NAME

★I'm GANNAMANENI BAL KISHAN RAO, R/o. 3-47, Domakonda Nizamabad Dt., TS. Changed My Name as GANNAMANENI KISHAN RAO, S/o. Gannamaneni Rajeshwer Rao.
NT-313042

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590